సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 141 | శుక్రవారం, 10 అక్టోబర్ 2025

# హైపాయే..!

## స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్

- తెలంగాణ ప్రభుత్వానికి షాక్..
- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎన్నికల నోటిఫికేషన్‌పైనా స్టే
- నాలుగు వారాలపాటు విచారణ వాయిదా
- అధికారుల శ్రమ వృథా



**మన చౌరాస్తా, హైదరాబాద్ :**

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు నిన్న పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరఫు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది.



ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

### అధికారుల కష్టం వృథా..!


ఓ వైపు బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేయాలని హైకోర్టులో కేసు నడుస్తున్నా.. ఎన్నికల సంఘం మాత్రం ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో గత 15 రోజులుగా అధికారులు ఏర్పాట్లలో మునిగిపోయారు. గురువారం ఉదయం మొదటి విడత నామినేషన్ల ప్రక్రియను సైతం ప్రారంభిస్తున్నట్టు ఆయా సెంటర్ల వద్ద ప్రకటించారు. అయితే సాయంత్రం హైకోర్టు స్టే రావడంతో ఎన్నికలకు బ్రేక్ పడింది. దీంతో అధికారులు ఇన్ని రోజులు పడిన శ్రమ వృథా అయినట్టు అయ్యింది. ఇక కోర్టు ఆదేశాల ప్రకారం అన్ని సవ్యంగా సాగితే మరో నెలన్నర తర్వాత డిసెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. లేదంటే ఇక కొత్త సవంత్సరంలోనే..!

# పొన్నాల.. ఎప్పుడూ పులె..!

టైం వచ్చినప్పుడు గర్జిస్తా..

ప్రజల కోసం గొంతెత్తుతా..

- అధికారం కోసం రాజకీయాలు చేయను
- శబ్దకాలుష్య వార్తలకు.. నిశబ్ధమే నా సమాధానం..
- బీఆర్ఎస్, కేసీఆర్ అంటే ఓ నమ్మకం..
- మార్పు కోసం ఇందులోకి వచ్చా..
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 100 శాతం గెలుపు మాదే..
- రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక పెరిగిపోయింది
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



2

SRIRAMA TRANSPORT

TRUSTED GOODS CARRIER - ON TIME, EVERY TIME

Kemidi Ramesh

9849146698

OUR SERVICES

- All Goods Vehicle
- Mini Goods Carrier
- 24x7 Transport Service
- House Shifting, Packers & Movers




# పొన్నాల.. పులె..!

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

'పొన్నాల అంటే అంత ఆశామాషీ కాదు.. నేను పులి లాంటి వాడిని.. టైం వచ్చినప్పుడే గర్జిస్తా.. ప్రజలు, ప్రజా సమస్యల కోసం కంఠం ఎత్తుతా.. తప్ప.. అధికారం కోసం రాజకీయాలు చేసే నీచ సంస్కృతి నాకు లేదు..' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొన్నాల మీడియాతో మాట్లాడారు. కొన్ని రోజులుగా 'పొన్నాల మళ్లీ కాంగ్రెస్‌లోకి..' అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న వార్తలకు పొన్నాల కౌంటర్ ఇచ్చారు. 'కొందరు నాలుగు గోడల మధ్య చేసిన తీర్మాణాలకు చేసిన వాటిని మరికొందరు బలపరుస్తూ వస్తున్న వార్తలకు నేను ఎలా సమర్ధిస్తా.. అయినా నేను బటకి వెళ్లినప్పుడు ఎవరైనా నన్ను అడ్డుకున్నారా.. నాతో మాట్లాడారా.. పోని ఇప్పుడైనా మాట్లాడారా..' అంటూ పొన్నాల మండిపడ్డారు. తాను అధికారం కోసం రాజకీయాలు చేయనని, మార్పు కోసమే బీఆర్ఎస్, కేసీఆర్‌ను నమ్మి ఈ పార్టీలో కి వచ్చానని స్పష్టం చేశారు. కొన్ని మీడియా గ్రూపులు తనపై చేస్తున్న వార్తల 'శబ్ధకాలుష్యానికి.. నిశబ్ధమే..' తన ఆయుధమని తెలిపారు. అది సరిపోకుంటే రెండోసారి 'చెంపదెబ్బ' సమాధానం అవుతుందని.. అదీ.. చాలకుంటే ఇక చెప్పను.. అంటూనే.. 'చెప్పు దెబ్బ' అన్నట్టు చమత్కరించారు.

- టైం వస్తే గర్జిస్తా.. ప్రజల కోసం కంఠం ఎత్తుతా..
- అధికారం కోసం రాజకీయాలు చేయను
- శబ్ధకాలుష్య వార్తలకు.. నిశబ్ధమే నా సమాధానం..
- బీఆర్ఎస్, కేసీఆర్ అంటే ఓ నమ్మకం..
- మార్పు కోసం ఇందులోకి వచ్చా..
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 100 శాతం గెలుపు మాదే..
- రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక పెరిగిపోయింది
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

### జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే..


జూబ్లీహిల్స్ ఉప్ప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని పొన్నాల ధీమా వ్యక్తం చేశారు. కొన్ని రోజుల కింద జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైందని.. ఈ క్రమంలో తమ పార్టీ అధినేత కేసీఆర్ మాగంటి సతీమణి సునీతను బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దింపారని తెలిపారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తమ అభ్యర్థిని గెలిపిస్తాయని పొన్నాల ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జనగామ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ ప్రేమలతా రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండ యాదిగిరి రెడ్డి, మజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, మాజిద్, రఘుతాగూర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా ఉండే అభ్యర్థులను గెలిపించండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**



**కొమురవెల్లి మన చౌరాస్తా :** మండలంలోని అయినాపూర్ గ్రామ సిపిఎం శాఖ సమావేశం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షునిగా ఉల్లంపల్లి సాయిలు వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి హాజరై ఐనాపూర్ గ్రామంలో ఉన్నటువంటి సభ్యులందరూ ఏ ఎన్నికల వచ్చి నా సిద్ధంగా ఉండాలని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడం కోసం ఎన్నో రకాల మోసపూరితమైన వాగ్దానాలు ఇచ్చి గెలిచి మొండి చేయి చూపించిన పరిస్థితి ఉంది ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వాలపై పోరాటాలు వత్తిడి తెచ్చిన పరిస్థితి ఉన్నాయి. మండలంలో గ్రామాల్లో కనీస సౌకర్యాలు ప్రజలకు చేయడంలో ప్రభుత్వం విఫలమైనప్పుడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించినటువంటి పరిస్థితి ఉంది రేపటి భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధంగా ఉంటారని ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు న్యాయం జరిగేంత వరకు నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పనిచేస్తారని వారు అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నో రకాల హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా నిజాయితీగా ప్రజలకు ఇచ్చినటువంటి పరిస్థితి లేదు ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రజలకు నెరవేర్చాలని లేని క్రమంలో ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మండల నాయకులు తేలు ఇస్తారీ గ్రామ కార్యదర్శులు కానుగుల రాజు కర్రోళ్ల ఎల్లయ్య సున్నం యాదగిరి పాశం చంద్రయ్య తేలు నరసింహులు దండు శంకర్ దెయ్యాల పోశయ్య అనిల్ కర్రోళ్ల రాకేష్ నర్సింలు రాజు నవీన్ గ్రామ మహిళా సంఘం నాయకులు ఉల్లంపల్లి నరసవ్వ నవనీత లక్ష్మి మంజుల అంజలి కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.



# హనుకొండలో పత్తి కొనుగోలుకు కేంద్రాలు

**జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ**

**హనుమకొండ, మన చౌరాస్తా :** పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో పత్తి కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ గురువారం తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ మాట్లాడుతూ జిల్లాలో 76463 ఎకరాల విస్తీర్ణంలో పత్తిని రైతులు సాగు చేశారని, సుమారుగా 917556 క్వింటాళ్ల పత్తి రానుందని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ పంట ఉత్పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. పత్తిని విక్రయించేందుకు రైతులు తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకుని కొనుగోలు కేంద్రాలకు రావాలన్నారు. పత్తిని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చేటప్పుడు చెత్తా చెదారం లేకుండా నాణ్యమైన పత్తిని తీసుకురావాలన్నారు. నాణ్యమైన పత్తి ఎనిమిది నుండి 12 శాతం లోపు తీసుకొని వచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మూడు జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్లు జరుగుతాయన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పారదర్శకంగా పత్తి కొనుగోలు ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సన్నాహక సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సూచించినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తూనికలు కొలతలు, రవాణా, అగ్నిమాపక, సీసీఐ, ఏఎంసి అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ



**బచ్చనపేట, మన చౌరాస్తా :** ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అడ్డుకుంటున్నాయని బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో, బీసీ వర్గాలలో వస్తున్న ఆదరణను ఓర్చుకోలేకనే ఎన్నికలను వాయిదా వేయాలంటూ కోర్టులను ఆయా పార్టీలు ఆశ్రయిస్తున్నాయని అందుకు ఇప్పుడు జరుగుతున్న తతంగాలే నిదర్శనమని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగటి విద్యనాథ్ ఎద్దేవా చేశారు. సత్తా ఉంటే ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచి చూపించాలని ఇలా ఓటమి భయంతో వెనకడుగు వేయడం సమంజసం కాదని ప్రజలకు సమాధానం చెప్పాల్సిన రోజు ఒక రోజు వస్తుందని వారు అన్నారు.

# ఆర్‌టీఐ దరఖాస్తుల్లో జనగామకు అవార్డు

**– గవర్నర్ చేతులమీదుగా అందుకున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా**




**జనగామ, మన చౌరాస్తా:** సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పీఐఓ, బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టీఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో అవార్డులను ప్రదానం చేశారు. ఈ క్రమంలో గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డును అందుకున్నారు. ఆర్‌టీఐ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. పెండింగ్ లేకుండా వ్యవహరిస్తున్నందుకు బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్‌గా జనగామ జిల్లా ఎంపిక అయిన సందర్భంగా కలెక్టర్ ఈ అవార్డును తీసుకున్నారు. జిల్లాకి వివిధ అంశాల్లో అనేక అవార్డులు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశా నిర్దేశంలో వివిధ శాఖల అధికారులుగా పని చేయడం గర్వంగా ఉందని పలువురు అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.




## ఈనెల 12న పల్స్ పోలియో

హనుమకొండ, మన చౌరాస్తా : ఈ నెల 12న ఆదివారం 5ఏళ్లలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు , జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి.. పోలియో నిర్మూలనకు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారతదేశంలో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, 12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301 ) పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472 ) బూత్‌లు ( 17) బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లాంటిట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని, జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు జూమ్ ద్వారా వైద్యాధికారులు, సూపర్వైజర్స్ తో డీఎంహెచో, డీఐఓ సమావేశం నిర్వహించారు.

# ఏటీసీ పనులను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ, మన చౌరాస్తా :** శాస్త్ర సాంకేతిక విద్యను అందించేందుకు ములుగు రోడ్డు లో ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి )లలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో నెలకొల్పిన హనుమకొండ, కాజీపేట, వరంగల్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీలలో కోర్సులకు అనుగుణంగా మిషనరీ, టూల్స్ అన్ని అందుబాటులో ఉండాలని అన్నారు. అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం చేయకుండా వారం పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఏటిసి విద్యార్థులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వనరులు సమకూర్చాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు, హనుమకొండ ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ ప్రిన్సిపల్ జి.సక్రు, కాజీపేట ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, వరంగల్ ఇన్చార్జి ఓంకార్, టీజీఐఐసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు

**వరంగల్, మన చౌరాస్తా :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో వరంగల్ జిల్లాకు సాధారణ పరిశీలకులు శృతి ఓఝా ఐఏఎస్, వ్యయ పరిశీలకులు డి శ్రీనివాస్ లు గురువారం వరంగల్ జిల్లాకు చేరుకోగా వారికి స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ సంధ్యారాణి పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది శిక్షణ , ఎస్ ఎస్ టి, చెక్ పోస్టుల ఏర్పాటు, బ్యాలెట్ బాక్స్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సజావుగా పోలింగ్ నిర్వహణకు తీసుకొంటున్న చర్యలు, శాంతి భద్రతలు, ఎన్నికల వ్యయ , తదితర అంశాలపై వివరించారు. జడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల విధానాన్ని తెలుసుకోనున్నారు.




# పొగాకు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. మల్లిఖార్జున్ జనగామ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని ఎన్‌సీడీ క్లినిక్‌ను గురువారం సందర్శించారు. సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. పొగాకు రహిత యువత ప్రచారంలో భాగంగా నిర్వహించిన అవగాహన ప్రదర్శనలో ఆయన జిల్లా వైద్యాధికారి పాల్గొన్నారు. పొగాకు పదార్థాల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ పొగాకు పదార్థాలకు స్వస్తి చెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని సూచించారు. జిల్లాలో కనీసం ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పాఠశాల ఉపాధ్యాయులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లు వంటి వారికి పొగాకు నియంత్రణ చర్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులను అభినందించిన సీపీ

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన పోలీస్ కుటుంబాల పిల్లలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా సత్కరించి అభినందనందించారు. కొద్ది రోజుల క్రితం ఎంబీబీఎస్ మొదట విడత కౌన్సిలింగ్లో సెంట్రల్ జోన్ షేక్ సలీమా కుమార్తె తాన్య సభ హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, హోంగార్డ్ బాలకిషన్ కుమారుడు ముప్పా చందుకు మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు, మరో హోం గార్డ్ మోహన్ కుమార్తె భవాని ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని.. వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని, తమ పిల్లలు యం. బి. బి. ఎస్ సీటు సాధించడం కృషి చేసిన తల్లిదండ్రులకు పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అడిషనల్ డీసీపీ లు శ్రీనివాస్, ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ తో హోం గార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు సీజేఐపై దాడి అమానుషం

**కాజీపేట, మన చౌరాస్తా :** ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవర్ధన్, కోమ్మాలు, వేణు, సిరిల్ లారెన్స్, మైలారం శంకర్ పాల్గొన్నారు.

# త్రివిక్రమ్.. వెంకీ కాంబో..

నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ప్లాన్  చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

